


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 199 ఆదివారం 27-07-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

### మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకలకు

## గౌరవ అతిథిగా మోదీ



**మాలె, జూలై 26:** మాల్దీవుల ప్రజల ఆకాంక్షలకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ చెప్పారు. ఆ దేశ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శనివారం ఆ దేశ ఉపాధ్యక్షుడు హుసేన్ మహమద్ లతీఫ్ సహా పలువురు నేతలను కలుసుకొన్నారు. 60వ స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకొంటున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. అవసరమైన సమయంలో తమ దేశానికి భారత్ అండగా నిలుస్తున్నందుకు ప్రధానికి లతీఫ్ కృతజ్ఞతలు తెలిపారని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకలు జరిగిన రిపబ్లిక్ స్క్వేర్‌లో ప్రధానికి ఆ దేశ అధ్యక్షుడు మహమద్ ముయిజ్జు, కీలక మంత్రులు సాదర స్వాగతం పలికారు. 50 నిమిషాలపాటు సాగిన స్వాతంత్ర్య వేడుకలను అధ్యక్షుడి పక్కనే కూర్చుని ప్రధాని వీక్షించారు. కాగా శుక్రవారం ముయిజ్జు, మోదీ మధ్య చర్చల ఫలితంగా మాల్దీవులు ఏటా చెల్లించాల్సిన రుణ మొత్తం 51 మిలియన్ డాలర్లకు బదులుగా 29 మిలియన్ డాలర్లకు అంటే 40 శాతం తగ్గించేందుకు భారత్ అంగీకరించింది. దీంతో ఆ దేశం ఆర్థిక సమస్యల నుంచి బయటపడేందుకు వీలవుతుంది.

## బిహార్‌లో జర్నలిస్టుల పెన్షన్ 15 వేలకు పెంపు



**పట్నా, జూలై 26:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిహార్ ప్రభుత్వం జర్నలిస్టులకు శుభవార్త తెలిపింది. వారికి అందిస్తున్న నెలవారీ పింఛనును రూ.9వేల మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. 'బిహార్ పత్రికార్ సమ్మాన్' పింఛన్ పథకం కింద ఇప్పటివరకు రూ.6 వేలు పొందుతున్న జర్నలిస్టులకు ఇకపై రూ.15 వేల పింఛను లభించనుంది. పింఛను తీసుకుంటున్న జర్నలిస్టు మరణించిన సందర్భంలో జీవిత భాగస్వామికి లేదా ఆ జర్నలిస్టుపై ఆధారపడిన వ్యక్తికి ఇప్పటివరకు ఇస్తున్న రూ.3 వేల పెన్షన్ కూడా రూ.10వేలకు పెంచుతున్నట్లు సీఎం నితీశ్ ప్రకటించారు.

### క్యాబినెట్ తరువాతే..

## 'స్థానికం'పై స్పష్టత!

**గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్.. కేంద్రానికి పంపిన బిల్లులు పెండింగ్‌లోనే**

**వీటిపై మంత్రివర్గంలో కీలక చర్చ..**



**హైదరాబాద్, జూలై 26:** బీసీ రిజర్వేషన్ల ఖరారు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మధ్య పడిన పీటముడిపై క్యాబినెట్ తరువాత ఒక స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం-2018 సెక్షన్ 285(ఏ)ను సవరిస్తూ ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపింది. దానికి ఇంకా ఆమోదం రాలేదు. మరోవైపు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతానికి పెంచేందుకు అ సెంబ్లీలో ఆమోదించి రెండు బిల్లులను పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదించడంతో పాటు వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాలని కోరుతూ కేంద్రానికి పంపింది. ఇది ఇప్పట్లో తేలే అవకాశాల్లేవు. అదే సమయంలో రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు సూచించిన గడువు శుక్రవారంతో పూర్తయింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు-బీసీ రిజర్వేషన్లపై ఏ రకంగా ముందుకు వెళ్లాలన్న దానిపై ప్రభుత్వం సోమవారం నిర్వహించే మంత్రివర్గంలో చర్చించనుంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఒక గడువు విధించింది. జూలై 25 నాటికి స్థానిక ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్లను ఖరారు చేయాలని, సెప్టెంబరు 30లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని సూచించింది. అయితే జూలై 25 నాటికి రిజర్వేషన్లు ఖరారు కాలేదు. ఇదే అంశంపై కోర్టులో గతంలో పిటిషన్ వేసిన వారు మరోసారి కోర్టుకు వెళ్లి.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు కాలేదని తెలిపే అవకాశం ఉంది. అదే జరిగితే కోర్టు కూడా దాని మీద ఈసారి కచ్చితమైన ఆదేశాలిచ్చే అవకాశాలున్నాయి. కాగా రాష్ట్రంలో ఏడాదిన్నరకు పైగా స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు ఆగిపోయాయి. ఈ క్రమంలో స్థానిక ఎన్నికలు, మరోవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలు పెట్టాలన్న డిమాండ్లు కొలిక్కిరావాలంటే పై రెండింటిలో ఏదో ఒకటి జరగాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### హక్కుల సంరక్షకులు

## న్యాయవాదులు

**ఎల్లప్పుడూ న్యాయం పక్షానే ఉండాలి: శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, జూలై 26 :** న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులు అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొనియాడారు. ప్రపంచ యవనికపై తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైదరాబాద్ 'ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్'గా మారుతోందని అన్నారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్‌నెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025' హైదరాబాద్ ఎడిషన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. 'ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది.

### గోదావరి జలాలను

## దూరం చేసే కుట్ర

**చంద్రబాబుకు అతి పెద్ద కోవర్టు రేవంత్**

**మా కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు**

**పోలీసులకు మెదడుందా? గడ్డి తింటున్నరా?**

**బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర సదస్సులో కేటీఆర్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్ సిటీ, జూలై 26:** గోదావరి జలాలను తెలంగాణకు శాశ్వతంగా దూరం చేసే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 1486 టీఎంసీల నికర జలాల్లో 968 టీఎంసీలు తెలంగాణకు ఇచ్చాక, ఏపీలో ఏ ప్రాజెక్టు కట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని తెలిపారు. ఈ మేరకు గోదావరి జలాల విషయంలో కేంద్రం అవార్డు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. "మన మెడ మీద కత్తి పెట్టి.. నెల రోజుల గడువు పెట్టి తెలంగాణ జల హక్కులకు పిండం పెట్టే కుట్రను రేవంత్, చంద్రబాబు కలిసి అమలు చేస్తుంటే మౌనంగా ఉందామా? కేంద్రం చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నా ఊరుకుందామా?" అని ప్రశ్నించారు. ఉప్పల్ సమీపంలోని మల్లా పూర్‌లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్‌వీ రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌పై ముప్పేట దాడి జరుగుతోందని, కేసీఆర్, గులాబీ జెండాను గెలవనీయవద్దనే కుట్రపూరిత ఎజెండా అమలవుతోందని తెలిపారు. తెలంగాణలో పనులన్నీ చంద్రబాబు కోవర్టులు చేస్తున్నారని కాంగ్రెసకు చెందిన ఓ ఎమ్మెల్యేనే చెప్పారని తెలిపారు. చంద్రబాబుకు అతిపెద్ద కోవర్టు రేవంత్‌రెడ్డేనని ఆరోపించారు. తన శిష్యుడు ఏం చెప్పినా వింటాడని చంద్రబాబు అనుకుంటున్నారని, కానీ.. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు కేసీఆర్ ఉన్నారన్న సంగతిని మర్చిపోతున్నారని అన్నారు. ఏ అనుమతి లేకుండా బనకచర్ల కడతాం.. కమీషన్లు పంచుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

# అన్నీ స్విగ్గీ పాలిటిక్స్!

## తమకు కావాల్సింది ఎక్కడ దొరుకుతుందనే చూస్తున్నారు

**సిద్ధాంతాల కోసం పాటుపడే నేతలు తగ్గిపోయారు**

**మేనేజ్‌మెంట్ రాజకీయాలే నడుస్తున్నాయి**

**ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రమాదకరం**

**కార్యకర్తలు పోయి వలంటీర్ల వ్యవస్థ వస్తోంది**

**ప్రస్తుత రాజకీయాలపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు**

**జైపాల్‌రెడ్డి పురస్కారాల ప్రదానోత్సవంలో ప్రసంగం**

**పీవీ తర్వాత అంత గొప్ప రాజకీయాలు జైపాల్‌వే**



**హైదరాబాద్/షాద్‌నగర్, జూలై 26:** ఒకప్పుటి ఆదర్శవంతమైన రాజకీయాలు పోయి ఇప్పుడంతా స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తమకు కావాల్సినది ఎక్కడ దొరుకుతుంది, ఎక్కడ త్వరగా డెలివరీ చేస్తారని చూస్తున్నారే తప్ప సిద్ధాంతాల కోసం పాటుపడేవారు తగ్గిపోయారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక విలువలు తగ్గిపోయాయని... మేనేజ్‌మెంట్ రాజకీయాలే ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఈ తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో కార్య కర్తలు పోయి వలంటీర్ వ్యవస్థ వస్తోందని కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్‌కు ప్రమాదకరమని చెప్పారు. సిద్ధాంతపరమైన రాజకీయాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు సహేతుక సూచనలు చేస్తే తీసుకోవడానికి తమకు ఎలాంటి ఇబ్బంది లేదని.. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు శాసన సభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని రేవంత్ చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 'జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డుల' ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అవార్డులను అందజేసి, మాట్లాడారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి నిలువెత్తు శిఖరమని కొనియాడారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్‌రెడ్డి అని, చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. "జైపాల్‌రెడ్డి పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు.

## ఆర్మీలో సరికొత్త దళం.. రుద్ర

**భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్' ఏర్పాటు**

**సరిహద్దుల్లో 'భైరవ్' పేరుతో లైట్ కమాండో బెటాలియన్**

**ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి.. కార్గిల్ అమరులకు నివాళి**



**న్యూఢిల్లీ, జూలై 26:** కాలానుగుణంగా మారుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో సరిహద్దుల వద్ద శత్రుమూకల ఆటకట్టించేలా భారత ఆర్మీలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. ఈ దళం పేరు 'రుద్ర'. ఇందులో పదాతి దళం, యుద్ధ వాహనాలు, సాయుధ యూనిట్లు, డ్రోన్లు, ఫిరంగి దళం, ప్రత్యేక శిక్షణ పొందిన సైనికులు... ఇలా విభిన్న రకమైన దళాలు ఒక గ్రూప్‌గా ఉంటాయని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది శనివారం వెల్లడించారు. కార్గిల్ విజయ్ దివస్(జూలై 26)ను పురస్కరించుకొని ఆయన ఈ ప్రకటన చేశారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోవడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఈ 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను రూపొందించినట్లు ఆయన వివరించారు. దీంతో పాటు, సరిహద్దుల్లో మెరుపు ఆపరేషన్ల కోసం 'భైరవ్' పేరుతో లైట్ కమాండో బెటాలియన్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ద్వివేది తెలిపారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. కార్గిల్ అమర వీరులకు నివాళి అర్పించేందుకు 'ఈ-శ్రద్ధాంజలి' పేరుతో కొత్తగా యాప్‌ను విడుదల చేశారు. ఈ యాప్‌లో కార్గిల్ యుద్ధం, సైనికుల వీర గాథలు ఉంటాయన్నారు. కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని శనివారం రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్.. కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. సైనికులకు శుభాకాంక్షలు తెలిపారు. "భారత సైనికుల అసాధారణమైన శౌర్యానికి కార్గిల్ విజయం ప్రతీక" అని ముర్ము అన్నారు. సైనికుల త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మోదీ కొనియాడారు.

**సిందూర్ తర్వాతనే రూపకల్పన**

భారతీయ సైనికుల కుటుంబాలకు చెందిన న్యాయ వివాదాల్లో సాయం కోసం కేంద్రం కొత్తగా 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన'ను తీసుకువచ్చింది. ఈ పథకం కింద కేంద్రప్రభుత్వం సైనికుల కుటుంబాలకు న్యాయ సాయం అందించనుంది. సైనికులు సరిహద్దులో విధులు నిర్వహించడం, తరచూ ఇళ్లకు వెళ్లడానికి వీలు కాని నేపథ్యంలో కేంద్రం ఈ కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దీన్ని ప్రకటించారు. శనివారం శ్రీనగర్‌లో జరిగిన ఓ సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ(నల్సా) ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ ఈ పథకాన్ని ప్రారంభించారు.

**ప్రత్యేక పాఠ్యాంశంగా ఆపరేషన్ సిందూర్**

ఆపరేషన్ సిందూర్‌ను ప్రత్యేక పాఠ్యాంశంగా పెట్టాలని ఎన్‌సీఈఆర్‌టీ యోచిస్తోంది. పాఠ్య పుస్తకాల్లో భాగంగా కాకుండా విడిగా 8 నుంచి 10 పేజీలతో రెండు మాడ్యూల్స్‌లో విద్యార్థులకు అందించనుంది. మూడు నుంచి ఎనిమిదో తరగతి వరకు ఒకటి, 9 నుంచి 12వ తరగతి వరకు మరొక మాడ్యూల్‌ను అందిస్తారు. అత్యంత విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రత్యేక పాఠ్యాంశంగా పెట్టడం ద్వారా విద్యార్థులకు భారత సైనిక శక్తి గురించి పూర్తి స్థాయిలో తెలిసి వస్తుందని ఎన్‌సీఈఆర్‌టీ భావిస్తోంది. దీంతో పాటు శుభాంశు శుక్లా రోదసి యాత్ర, చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-వన్, కోవిడ్-19, జీ-20 సదస్సు, డిజిటల్ ఇండియా తదితర అంశాలను కూడా ప్రత్యేక పాఠ్యాంశాలుగా పెట్టాలని యోచిస్తోంది.

## కేటీఆర్‌కు మతిభ్రమించింది

**తెలంగాణలో కాంట్రాక్టులు కొట్టేశానా?**

**రూ.1660 కోట్ల కాంట్రాక్టు నామినేషన్‌పైఎవరైనా ఇస్తారా?.. గతంలో మీరిచ్చారా?**

**బీజేపీ నేత, ఎంపీ సీఎం రమేశ్ ధ్వజం**

**రండి.. చర్చిద్దాం: కేటీఆర్**



**అనకాపల్లి/హైదరాబాద్ సిటీ, జూలై 26:** తెలంగాణ ప్రతిప్రతిపక్షం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌పై బీజేపీ నేత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా సహా ఇతర వేదికలపై తనను ఉద్దేశించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్‌కు మతిభ్రమించిందని విమర్శలు గుప్పించారు. చట్ట బద్ధంగా, నిబంధనల మేరకు తమ 'రిత్విక్ సంస్థ' తెలంగాణలో పనులు దక్కించుకుందని రమేశ్ తెలిపా రు. ముఖ్యంగా రూ.1,660 కోట్ల విలువైన పనులను నామినేషన్ పద్ధతిలో తాను దక్కించుకున్నట్టు కేటీఆర్ ప్రచారం చేస్తున్నారని, కానీ.. ఇది ఎక్కడైనా సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తాను రుణాలు ఇప్పించినందుకే.. నామినేషన్ పద్ధతిలో పనులు ఇచ్చారన్న కేటీఆర్ వ్యాఖ్యలను రమేశ్ తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డితో కుమ్మక్కై కాంట్రాక్టు పొందానని చెప్పడం అవాస్తమన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు పనులు అప్పగించే సమయంలో ఎటువంటి నిబంధనలు పాటిస్తుందో పదేళ్లు మంత్రిగా చేసిన కేటీఆర్‌కు తెలియదా?. అని సీఎం రమేశ్ ప్రశ్నించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు ఢిల్లీలో తన ఇంటికి వచ్చిన కేటీఆర్ ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలని సీఎం రమేశ్ అన్నారు. సీబీఐ, ఈడీ దాడులు తమ వరకు రాకుండా చూడాలని, కవితను బయటకు తీసురావాలని కోరలేదా? అని ప్రశ్నించారు. ఈ పనిచేస్తే బీఆర్ఎసను బీజేపీలో విలీనం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కూడా వ్యాఖ్యానించారన్నారు. ఆ మాటలు మరిచిపోయారా? అని రమేశ్ నిలదీశారు. అన్ని విషయాలపైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

# స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ వారిచే విద్యార్థులకుటీ షర్ట్స్ వితరణ

## అచ్చ ప్రశాంత్, ప్రియాంక దంపతులు తక్షశి లా స్కూల్

## 1996-97 పదవ తరగతి విద్యార్థుల సౌజన్యంతో - రామసహాయం జయాకర్ రెడ్డి జ్ఞాపకార్థం




**తొలి సమయం, మహబూబాబాద్ జులై 26:** కంబాల పెల్లి జడ్.పి.హెచ్.ఎస్ పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ మహబూబాబాద్ ఆధ్వర్యంలోఅచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు మరియు 1996-97 తక్షశిల పబ్లిక్ స్కూల్ 10వ,విద్యార్థుల సౌజన్యం తో రామసహాయం జయాకర్ రెడ్డి జ్ఞాపకార్థమై టీ షర్ట్స్ వితరణ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా జి. ఉప్పలయ్య మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సేవలు అభినందనీయం అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు తమ పాప ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన శుభ సందర్భముగా పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ స్కూల్స్ ను భలోపేతం చేయడం లో భాగంగా ఇలాంటి ఉన్నతమైన కార్యక్రమాలకు అందరు నడుం కట్టాలని అన్నారు తమ.సంస్థ ప్రభుత్వ పాఠశాల చదువే పిల్లలకు సహాయం చేయడంలో ముందుంటుంది అన్నారు, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల అందరికి డ్రెస్ కోడ్ ఉండాలనే లక్ష్యంతో నూతన ఒరవడికి శ్రీకారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థిని విద్యార్థులకు కూడా టీ షర్ట్స్ ఉండాలనే దృఢ సంకల్పంతో సాధ్యమైనంత వరకు అన్ని పాఠశాలలకు ఏకరూప టీ షర్ట్స్ ను అందజేయాలని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్ణయించుకుంది .అన్నారు దానిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ టీ షర్ట్స్ ను పంపిణీ చేసాము అన్నారు. ఈ కార్యక్రమములో తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం సోహన్ బి శ్రీనివాస్ రావు, అవునూరి రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, వీరభద్రం, మల్లారెడ్డి, తిరుపతి, ఝాన్సీ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, యుగేందర్ రాధిక సువర్ణ శ్రీజ , కవిత మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## - ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ)

## - మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

**తొలి సమయం: ఇనుగుర్తి:జూలై.26** వస్తువుల ఎగుమతి దిగుమతి చేస్తూ దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోసిస్తున్న హమాలీల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సంఘం రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా జులై 31న జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శన,ధర్నాలు జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా ఇనుగుర్తిలో కరపత్రాలు పంచుతూ ఆవిష్కరణ చేయడం జరిగింది. సుమారు నాలుగు కోట్ల మంది దేశవ్యాప్తంగా హమాలి కార్మికులు ఉన్నారని, రాష్ట్రంలో ఐదు లక్షల మంది రోజు అనేక వస్తువులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని వారికి కనీస వేతనాలుచట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవి డిమాండ్ చేశారు. రెక్కలు ముక్కలు చేసుకుని పొద్దంతా కష్టపడ్డ కార్మికునికి కనీస కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి వచ్చే కూలి జీతం సరిపోవటం లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల్ తీసుకొచ్చి కార్మిక వర్గ సమస్యలపైపుండు మీద కారం చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనం 26000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం



అందించాలని తదితర డిమాండ్లపై ఈనెల 31న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు కందాల యాకయ్య కస్తూరి బిక్షపతి, తోపాటు రవీందర్ వెంకన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# నిశ్చయ తాంబూలాల శుభకార్యాలకు హాజరైన మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 26.** శ్రావణమాసం లో పెళ్లి ముహూర్తాలు ప్రారంభం కావడంతో ఇన్నాళ్లు వేచి చూసిన జంటలకు ముహూర్తాలు నిశ్చయమవుతున్నాయి. శనివారం నాడు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పుచ్చకాయల కృష్ణ యాదవ్ - భద్రమ్మ ల కూతురు నవ్య- గిరిధర్. ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు పుచ్చకాయల కోటయ్య యాదవ్, పుచ్చకాయల శ్రీనివాసరావు చిత్తారు రామకృష్ణ, బండారు ప్రభాకర్ యాదవ్, చిత్తారు వెంకటేశ్వరరావు గోసు చంద్రశేఖర రావు, చింతలచెరువు సుందరయ్య, భానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఆయన ఇల్లు నాణేల మ్యూజియం

## చరిత్రను నాణేల రూపంలో పరిచయం చేస్తున్న మానాల వెంకటేశ్వర్లు

**తొలి సమయం, ఇల్లందు.జూలై, 26.** పాత చారిత్రక నాణేలను భద్రపరిచే అభిరుచిని స్ఫూర్తిగా మలుచుకున్న మానాల వెంకన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ మారుమూల గిరిజన ప్రాంతం గుండాల మండలం కు చెందినవారు. కిరాణ షాప్ నిర్వహిస్తూ గత 40 సంవత్సరాలుగా పురాతన నాణేల సేకరణకు తన జీవితం అంకితమిచ్చారు.స్వాతంత్ర్యం రాక ముందటి కాలానికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటిష్ పాలన, నిజాం పరిపాలన, రాజుల కాలం నాటి నాణేలు అణా అంతకన్నా చిన్నవి 22 నాణేలు అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత 1పైసా 2 పైసాలు, 3 పైసలు, 4 పైసలు, 5 పైసలు,10 పైసలు, 20 పైసలు, 25 పైసలు, 50 పైసలు, 1రూపాయి, 2 రూ, 5రూ,10 రూ, 20 రూ, 50 రూ, వంద నోట్లు ఉన్నాయి. భారత ప్రభుత్వం విడుదల చేసిన రిపబ్లిక్ ఇండియా నాణేలు అలా ఆయన దగ్గర సురక్షితంగా భద్రపరచ బడ్డాయి.తన షాప్‌కు వచ్చే కస్టమర్ల నుంచి పాత నాణేలను సేకరించడం ద్వారా ఈ అరుదైన నాణేల సంగ్రహాన్ని విస్తరిస్తున్న వెంకన్న చరిత్రపై అవగాహన లేకుండా పెరుగుతున్న నేటి తరానికి ఒక సంపదగా ఈ సమాచారం అందిం చాలని భావిస్తున్నారు.డిజిటల్ లావాదేవీల ఆధిపత్యంలో నాణేల వాడకం తగ్గుతున్న నేపథ్యంలో, తాను సేకరించిన నాణేల ద్వారా విద్యార్థులకు చరిత్రపై అవగాహన కల్పించాలని సంకల్పించుకున్నారు. త్వరలో తన ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో



విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణేల పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.భవిష్యత్ తరాలకు మన భారతదేశ చరిత్రను తెలియజేయాలన్న చిరు కోరికే నా నాణేల సేకరణ అభిరుచి వెనుక నన్ను నడిపిస్తున్న శక్తి అని మానాల వెంకన్న పేర్కొన్నారు. చరిత్రపై ప్రేమ, నాణేలపై మక్కువ కలిగినవారు తప్పక సందర్శించవలసిన ఓ ప్రత్యేకత ఆయన ఇల్లు.

# పాఠశాల సముదాయ రెండవ రోజు సమావేశానికి

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంద్రు రవీందర్ రెడ్డి ,DEO మహబూబాబాద్

**తొలి సమయం తొర్రూరు జులై 26** ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ కృషి చేయాల న్నారు. సమావేశం ఖమ్మంలో ప్రస్తావించిన అంశాలను చర్చించినారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో లైబ్రరీ పీరియడ్



కేటాయించాలి. రీడింగ్ corner ను పిల్లలకు అందుబాటులో ఉంచాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి మహంకాళి.బుచ్చయ ప్రధానో పాధ్యాయులుజెల్లా లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత సమాజంలోని అందరి బాధ్యత




**తొలి సమయం మరిపెడ 26 జూలై 2025** మరిపెడ మున్సిపాలిటీ,మరిపెడలో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కేంద్ర బస్టాండ్ ఆవరణం మరియు ప్రధాన వీధుల్లో శ్రమదాన కార్యక్రమం ఈ రోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని, ప్రజలతో కలిసి శ్రమదానంలో భాగస్వామ్యులయ్యారు.పరిసరాల పరిశుభ్రత అనేది అందరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రజలలో భాగస్వామ్యాన్ని పెంచేలా ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు, మాజీ సర్పంచులు,యువజన నాయకులు,ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రముఖ నాయకులు స్వయంగా పాల్గొనడం వలన ప్రజల్లో అవగాహన పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. శ్రమదానంలో ప్రజల భాగస్వామ్యం కొనసాగాలని అన్ని వర్గాలను డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు.

# కేజీబీవీ టీచర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

## -జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువతీసుకోవాలి

## జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



**తొలి సమయం, మహబూబాబాద్ జులై 26:** కేజీబీవీ టీచర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ కోరారు తన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులోస్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2023, 24, లో రాసిన కేజీబీవీ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో టీచర్ల ప్రక్రియ కొరకు పరీక్షరాసి మంచి ఉత్తీర్ణత సాధించి మెరిట్ ఉన్న విద్యార్థులను, టీచర్లను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 18 మండలాలలో ఖాళీగా ఉన్న టీచర్ల భర్తీ ప్రక్రియ కొరకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చొరవతీసుకోవాలని కోరారు, నియామకాల ప్రక్రియను ప్రారంభించి, నిరీక్షిస్తున్న విద్యార్థులకు, టీచర్లకు, న్యాయం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ వేదికగా కోరుతున్నాను అన్నారు, దాదాపు అన్ని జిల్లాలలో ఈ ప్రక్రియను దాదాపు నెమ్మది ప్రారంభం అయ్యింది అన్నారు అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా లో కూడా ప్రక్రియను షురూ చేయాలి అన్నారు

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

## ట్రైనింగ్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ సతీష్ కుమార్




**తొలి సమయం మహబూబాబాద్ జులై 26:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఉపాధి కల్పించనున్నట్లు ట్రైనింగ్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ సతీష్ కుమార్ శనివారం తెలిపారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల యోజన, ఈజీ ఎం రాష్ట్ర ప్రభుత్వ సంయుక్తా ఆధ్వర్యంలో సాహితి సంస్థ ద్వారా బీపీఓ వాయిస్, హెల్త్ కేర్ లాజిస్టిక్స్ లైఫ్ సైన్స్, కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టూరిజం హాస్పిటల్ కి ఎలక్ట్రానిక్, హార్డ్వేర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు మూడు నెలల పాటు దరిపెల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజ్, ఖమ్మం నందు ఉచిత శిక్షణతో పాటు ఉచిత హాస్టల్ వసతి ఉద్యోగ సదుపాయం కల్పించబడునని పేర్కొన్నారు. వివరాలకు సతీష్ కుమార్ 9490109490,9849869694 ఈ నెంబర్లో సంప్రదించవచ్చు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయండి



**తొలి సమయం పెబ్బేరు**

పెబ్బేరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదివారం పెబ్బేరు పట్టణానికి రానున్నారని ఆయన పర్యటనను పెబ్బేరు ఉమ్మడి మండల ప్రజలు విజయవంతం చేయాలని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పెబ్బేరులో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. గద్వాల జిల్లా పర్యటన ముగించుకొని ఆయన రంగాపూర్ మీదుగా పెబ్బేరు పట్టణానికి చేరుకోనున్నారని, రంగాపూర్ బైపాస్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ను ఆహ్వానించి బైకు ర్యాలీతో పట్టణంలోకి తీసుకురావాలని చెప్పారు. పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ప్రసంగిస్తారని చెప్పారు. అనంతరం పెబ్బేరు నుంచి బైకు ర్యాలీగా వనపర్తికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రసంగించనున్నారని చెప్పారు. కనుక ఉమ్మడి మండల ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హేమా రెడ్డి, క్రాంతి, శ్రీనివాస్ గౌడ్, రంగ గౌడ్, ఆంజనేయులు, రామకృష్ణ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు గుడ్ న్యూస్

## ఇక మీదట ఆ పనిచేయాల్సిన అవసరం లేదు



**తొలి సమయం జూలై 26 2025**

తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ తీసుకునే వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక మీదట బయోమెట్రిక్ విధానం ద్వారా పెన్షన్ చెల్లించే విధానానికి స్వస్థి పలికి ఫేసియల్ రికగ్నిషన్ విధానంలో చేయూత పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 29 నుంచే ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. రాష్ట్రంలో సుమారు 44 లక్షల మంది పెన్షన్ దారులున్నారు. వారిలో వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, చేనేత, గీత, ఫైలేరియా, హెచ్ఐవీ, డయాలసిస్ తదితర బాధితులున్నారు. అయితే వీరిలో చాలామంది ముఖ్యంగా వృద్ధుల వేళ్ల రేఖలు అదృశ్యమ య్యాయి. దీంతో ప్రతినెల పెన్షన్ తీసుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వారి రేఖలు లేనందున బయోమెట్రిక్ సాధ్యం కావడం లేదు. దీంతో వారికి పెన్షన్ సకాలంలో రావడం లేదు. కొంతమంది పెన్షనర్ల నిధులను ఇతరులు కాజేస్తున్నారు. ఈ విషయాలన్నింటినీ సమీక్షించిన ప్రభుత్వం ఫేసియల్ రికగ్నిషన్( ముఖ గుర్తింపు) విధానం అమలు చేయాలని నిర్ణయించింది.కాగా ఈ ఫేసియల్? రికగ్నిషన్? విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం టీజీ ఆన్‌లైన్ సంస్థ నుంచి టెక్నికల్ సపోర్టు తీసుకుంటుంది. తొలిదశలో పోస్ట్? ఆఫీస్ ల ద్వారా పెన్షన్లు పొందే 23 లక్షల మందికే ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ఇక బ్యాంకుల్లో పింఛన్లు పొందుతున్న 21 లక్షల మందికి మాత్రం ప్రస్తుత విధానమే అమలు చేస్తారు. ఈ కొత్త విధానం కోసం ప్రత్యేక యాప్?ను ప్రభుత్వం రూపొందించింది. ఈ విధానంపై అవగాహన కోసం పోస్టుమాస్టర్లు, పంచాయతీ సెక్రటరీలు, పోస్టుమ్యాన్?లు, బిల్? కలెక్టర్లకు దీనిపై ఇప్పటికే శిక్షణ ఇచ్చింది. దీంతో పోస్టు ఆఫీసుల ద్వారా పెన్షన్ పొందే వారు తమ ఫేసియల్? రికగ్నిషన్ ద్వారా పెన్షన్ పొందే అవకాశం ఉంది.ఇక ఫేసియల్? రికగ్నిషను అమలు చేయడం కోసం రూ.13 కోట్లతో 6,000 మంది పోస్ట్‌మ్యాన్‌లు, పోస్టుమాస్టర్లకు కొత్త ఫోన్ల కొనుగోలుకు చేయడానికి ఆర్డర్ ఇచ్చింది. ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులకు ట్రైనింగ్ కూడా ఇచ్చారు. శనివారం(ఇవాళ) పోస్టల్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులకు ఫేసియల్? రికగ్నిషన్?పై శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం వారు సంబంధిత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుం టారు. సోమవారం పెన్షన్లకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మంగళ వారం నుంచి కొత్త విధానాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది.పోస్టాఫీస్‌కు వెళ్లిన వారి ఫొటో తీసి ఆధార్‌లో ఉన్న ఫొటోతో సరిపోల్చి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. అనంతరం వారికి పింఛను డబ్బులను చెల్లిస్తారు. ఎవరికైనా ఫొటోలు తీయలేని పరిస్థితి ఉన్నట్లయితే బయోమెట్రిక్ విధానం ద్వారానే పింఛన్? ఇస్తారు. ఫేసియల్? రికగ్నిషన్?, బయోమెట్రిక్?రెండూ పనిచేయని వారుంటే వారికి గ్రామ కార్యదర్శులు వేలి ముద్రలు వేసి పింఛన్? అందజేసే ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు.తెలంగాణలో 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు పెన్షన్ వస్తోంది. వీరితో పాటు వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు కూడా ప్రభుత్వం ఆసరా పింఛన్లు అందిస్తోంది. ఈ పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఇప్పటి వరకు ఆధార్? ఐడీ కార్డు లేదా డేట్? ఆఫ్? బర్త్ సర్టిఫికెట్/ వయసును సూచించే ఏదైనా కార్డు చూపిస్తే సరిపోయేది. కానీ ఇకమీదట ఆధార్?తో పాటు ఓటర్? కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం సైతం కావాలని కొన్ని చోట్ల అధికారులు తిరకాసు పెడుతుండటంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని నివారించడం కోసం ఫేసియల్? రికగ్నిషన్ విధానాన్ని అమల్లోకి తేనున్నారు

# టీం సంభవ ఫౌండేషన్ ఔదర్యం

## 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు లక్ష రూపాయల

## విలువైన నోటు బుక్స్, బ్యాగులు స్టేషనరి పంపిణీ

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 26**

భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని తిప్పకుంటా, గట్టుమల్ల, బాబోజీతండా, కొత్తూరు, బట్టుతండా, ప్రాథమిక పాఠశాలల్లోని 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు లక్ష రూపాయల విలువైన బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరి ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కన్స్ట్రక్షన్ స్పెషాలిటిస్ ఐటి సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేయూతతో గట్టుమల్ల పంచాయతీ గంగమ్మకాలనీ లో 2 లక్షలతో అంగన్వాడీ భవనాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో వాలంటీర్ రూప్లా నాయక్ ఇక్కడి విద్యార్థులకు బ్యాగ్ లను అందించేలా చూడాలని కోరగా టీం సంభవ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు బ్యాగ్స్, నోట్స్, స్టేషనరి అందించడంతో పాటుగా గంగమ్మ కాలనీ మధ్య గుంపు వారికి బట్టలు కూడా పంపిణి చేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లా ప్రజలకు తమ వంతుగా



సహాయ, సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా టీం సంభవ ఫౌండేషన్ సత్యప్రసాద్, పృథ్వి, పురుషోత్తం, దేవి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

## నాసాలో సత్తా చాటిన కొత్తగూడెం శ్రీచైతన్య విద్యార్థుల అద్భుత ప్రతిభ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 26**

కొత్తగూడెం శ్రీచైతన్య (కే 1) విద్యార్థులు నాసాలో ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ అనిల్ కుమార్ బుధవారం తెలిపారు. ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు నాసా ప్రాజెక్టుగా ప్రొమోటియాస్ అనే ప్రాజెక్టును తమ స్వశక్తితో తయారు చేశారని వారు తెలిపారు. ఆ ప్రాజెక్టుకి స్టేట్ లెవెల్ లో ఫస్ట్ ప్రైజ్ గెలుపొందారని, శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిదానిలో ముందంజలో ఉంటారని, వారికిసహకరించినఉపాధ్యాయునిఉపాధ్యా యుల కు మరియు విద్యార్థులకు, వారి తల్లిద౯ండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఇంకా ఇదేవిధంగా ఈ సంవత్సరము కూడా ఇలాంటి కాంపిటీషన్ ప్రాజెక్టులో ముందంజలో ఉండాలని కొని యాడారు. మరియు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ మరియు సర్టిఫికెట్స్ ఇచ్చి గౌర వించారు. ఈ కార్యక్రమంలో డీన్ రామబ్రహ్మం, నాసఇన్చార్జ్ నరసింహ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తొలి సమయం భద్రాది కొత్తగూడం జులై 26**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (టీ జీ ఎస్ వ్ ఆర్ ఎస్)ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగు దొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపా యాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ, తక్షణమే సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను



పరిశీలించి, వారి ప్రతిభను అభినం దించారు. వారి ఆలోచనా శైలి ప్రశం ౕనీయం అని పేర్కొ న్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నార ు.కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూలై 26**

పాలకుర్తి మండలంలోని గ్రామాలకు చెందిన మల్లంపల్లి, మంచుప్పల, విసునూర్, గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డిఝాన్సి రాజేందర్ రెడ్డి వెంట..బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ జడ్పీ కోఆప్షన్ ఎండి మదర్, మండల యూత్ అధ్యక్షులు హరీష్, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, ఉన్నారు..

## కార్మిక పక్షపాతి కూకట్ల శంకర్

## ప్రథమ వర్ధంతి సభ : సి పి ఎం



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 26.**

కూకట్ల శంకర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏలూరి భవన్ లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు.అనంతరం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కూకట్ల శంకర్ కార్మిక కర్షక పక్షపాతిగా పేద బడుగు బలహీనతల వర్గాల ప్రజలకు అండగా నిలబడి కార్మిక పోరాటాలు చేశాడని నిరంతరం పేదల క్షేమమే కోరుకున్న మహా నేత శంకర్ అని ఆయన అన్నారు.ఆయనకు నివాళులు అర్పించమంటే ఆయన పయనించిన బాటలో నిలడవాలని పిలుపు నిచ్చారూ ఈ కార్యక్రమం లో మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్, మాదరపు వెంకటేశ్వర్లు, కోడెం బోస్, నల్లి నర్సయ్య,వీరయ్య, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్ ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 26**

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ కి డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలో ఈ రోజు ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 26**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 30న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కొత్తకోట పట్టణానికి రాక

**ఈ నెల 30న కొత్తకోట పట్టణ కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల మహాగర్జన. సన్నాహక సదస్సు**

**రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి.**

**- ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ.**



**తొలి సమయం వనపర్తి జులై 26**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు టైగర్ జంగయ్య మాదిగ అన్నారు.పెద్దమందడి మండలం మోజర్ల గ్రామం కమ్యూనిటీ హాల్ హల్ దగ్గర ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల గ్రామ సమీక్ష సమావేశం కొమ్ము చెన్నకేశవులు మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టైగర్ జంగయ్య మాదిగ మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడి oదని అన్నారు.అందులో భాగ ంగానే ఆరోగ్యశ్రీ పథకం, వి , వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు.ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో మహా గర్జనను నిర్వహించి తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు.ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు.రేపటి నుండి ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని ఉద్యమ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ , గట్టు స్వామి మాదిగ, మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, గట్టు ధనుంజయ్ , గట్టు సతీష్ ,గట్టు మన్యం మాదిగ, దయాకర్ మాదిగ గోపయ్య మాదిగ గట్టు పెంటన్న, మనోహర్ రెడ్డి, ఓ కానాం ౕల్లి కురుమయ్య జగన్ గౌడ్ గొల్ల వెంకటయ్య, కృష్ణారెడ్డి, అజయ్ కుమార్ గట్టు కొండన్న , గట్టు నరేష్, చంద్రయ్య, ఉషనయ్య, మురళి, శ్రీను, వృద్ధులు,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# లక్షల వైద్యం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో ఉచితం

**రోగి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు**

**తొలి సమయం, ఇల్లందు.జూలై, 26.**
కాంగ్రెస్ పార్టీ అధికారం లో వచ్చిన అనంతరం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యా న్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఇన్దుకుగాను అధిక మొత్తంలో నిధులను కేటాయిస్తూ సర్కారు దవాఖానాల రూపురేఖలను మారుస్తున్నది. లక్షల వైద్యం ఇల్లందుప్రభుత్వ వైద్యశా లలో ఉచితం .రైటర్ బస్తి ఏరియా కు చెందిన ఖ్యాతి అనే 18 సం" (ముక్కులో ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్న రోగికి ఇఎన్టి డాక్టర్ రవి తేజస్వి ఆధ్వర్యంలో సర్జరీ (వంకర పోయిన ముక్కు దూరము సరి చేయడం, పెరిగిన కండ భాగంలో తొలగించారు) జరిగింది.ఈ సర్జరీ కోసం రోగి తల్లిదండ్రులు ఖమ్మంలో ఈఎన్టి డాక్టర్ను సంప్రదించగా వారు సర్జరీకి 40 వేలు ఖర్చు అవుతుంది అని పరీక్షలు చేసిన వైద్యులు తెలిపారు.నందు ఏరియా హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటలు అందించిన చేయూతతో బీసీ హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు సహాయ సహకారాలతో అత్యంత క్లిష్టతరమైన, లక్షల ఖర్చుతో కూడిన ఈ ఎన్ టి సర్జరీలు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ ద్వారా జరుగుతున్నవి. ఈ సర్జరీలో డాక్టర్ రవి తేజస్వి, నర్సింగ్ సూపర్ ఇండెంట్ ఫర్జానా, హెడ్ నర్స్ భారతి, నర్సింగ్ ఆఫీసర్ లలిత పాల్గొన్నారు.ఈఎన్టిసేవలనువినియోగి



ంచుకోగలరు అని డాక్టర్ జి హర్షవర్ధన్ సూపరిండెంట్ విజ్ఞప్తి చేశారు. తమ కుమార్తెకు లక్షల ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందజేయడం పట్ల వైద్యులందరికీ రోగి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్**




**బచ్చన్నపేట జూలై 26 ప్రజా అక్షరం ప్రతినిధి**
పేదవారి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజల కలను నిజం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పది కాలాలపాటు చల్లగా ఉండాలని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మహిళలు సుండు అశ్విని. గర్నెపల్లి శిరీష. బండారి చంద్రకళ. జంగిటి మంజుల. మేకల వెంకటమ్మ అన్నారు. శనివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ చేసి ముగ్గు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూపిస్తూ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పిన డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి . జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తరఫున పార్టీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరోళ్ల నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు సుండు రవి, యూత్ అధ్యక్షులు కాయిత గణేష్,ఆరుగొండ విజయ్ కాంత్,బండారి భాస్కర్,రామ్ నర్సింలు, గిద్యాల రవి,కొమ్ము శ్రీధర్,ఎర్రోళ్ల రాజు, ఆరుగొండ సాయిరామ్, బైరి సంతోష్, కాయిత అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గర్నెపల్లి వెంకటేష్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**టియు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**

**తొలి సమయం ఇనుగుర్తి జులై 26:**
వస్తువుల ఎగుమతి దిగుమతి చేస్తూ దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోసిస్తున్న హమాలీల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సంఘం రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా జులై 31న జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శన,ధర్నాలు జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా ఇనుగుర్తిలో కరపత్రాలు పంచుతూ ఆవిష్కరణ చేయడం చేశారు సుమారు నాలుగు కోట్ల మంది దేశవ్యాప్తంగా హమాలి కార్మికులు ఉన్నారని, రాష్ట్రంలో ఐదు లక్షల మంది రోజు అనేక వస్తువులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని వారికి కనీస వేతనాలుచట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు రెక్కలు ముక్కలు చేసుకుని పొద్దంతా కష్టపడ్డ కార్మికునికి కనీస కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి వచ్చే కూలి జీతం సరిపోవటం లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మిక వర్గ సమస్యలపైపుండు మీద కారం చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనం 26000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అందించాలని



తదితర డిమాండ్లపై ఈనెల 31న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు కందాల యాకయ్య కస్తూరి బిక్షపతి, తోపాటు రవీందర్ వెంకన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# నేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్ లో గ్రామ పరిపాలన అధికారుల పరీక్షకు సర్వం సిద్ధం

**సెంటర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్**



**తొలిసమయం, మహబూబాబాద్ జూలై 26:**
నేడు ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూ బాబాద్ లో జరగబోయే గ్రామ పరిపాలన అధికారి (జిపిఓ), అధికారుల పరీక్ష, తెలంగాణ మోడల్ స్కూల్ అనంతరం లలో లైసెన్సుడు సర్వేయర్ల పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను ప అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారుఈ సందర్భంగా ఆయన పరీక్షల కేంద్రాలలో కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ఆయన వెంట పరీక్షల నోడల్ అధికారులు నరసింహమూర్తి, డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, డిఎహ్ఓ మరియన్న, సంబంధిత అధికారులు ఉన్నారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్



**తొలి సమయం వనపర్తి జులై 26 జూలై**
ఈరోజు కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ని బిజెపి పార్టీ కార్యాలయం లో ఆర్మీ జవాన్లకు జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో ఎక్స్ ఆర్మీ రత్న శేఖర్ రెడ్డి కి, ఆంజనేయులు కి, కేశవులు కి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కుమారస్వామి , బిజెపి సీనియర్ నాయకులు చిత్తరి ప్రభాకర్, మరియు జిల్లా మహిళా మోర్చా నాయకురాలు టి.అర్చన ఉపాధ్యక్షులు, వారణాసి కల్పన, మాజీ అధ్యక్షులు, సుగురు లక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఐటీ సెల్ మాజీ కన్వీనర్ 26 6 వార్డు బిజెపి నాయకులు విజయ్ కుమార్ తదితరులు ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు..

# పెన్షన్ పంపిణి విధానం పై గ్రామకార్యదర్శులు పోస్ట్ ఆఫీస సిబ్బంది కి శిక్షణ.



**తొలి సమయం మహబూబాబాద్ జులై 26:**
శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి లు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సంబంధిత విభాగం వారికి పెన్షన్ పంపిణీ విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు, ప్రభుత్వం కల్పించే వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర వారు చేయూత పథకం ద్వారా పెన్షన్ పొందడం జరుగుతుంది, ప్రస్తుతం కొంతమందికి వేలిముద్రలు ద్వారా సాంకేతిక సమస్యలు ఏర్పడడం జరిగింది, అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఫేస్ రీడింగ్ ద్వారా పెన్షన్ పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలంలో నాటు వేసిన ఎమ్మెల్యే

**తొలిసమయం మరిపెడ జులై 26 2025**



వరి పొలంలో నాట్లు వేసిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.. అనేక అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు హాజరయ్యేందుకు మరిపెడ మండలంలో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఉల్లెపల్లి గ్రామ సమీపంలో వరినాట్లు వేస్తున్న మహిళలను చూసి తన కాన్వాయ్ ని ఆపారు. నాటు వేస్తున్న మహిళలను ఆప్యాయంగా పలకరించారు. అంతలోనే తన పాయింట్ పైకి మలుచుకొని.. టక్కున బురద పొలంలోకి దిగారు. పాటలు పాడుతున్న మహిళలతో కలిసి చక..చకా నాటు వేసి అందరిని ఆశ్చర్యపరిచారు. ఈ.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్మీడియెట్ చదివేంత వరకు ప్రతి వ్యవసాయ పని చేసానని గతాన్ని గుర్తుచేసుకున్నారు. అన్నదాత బాగుంటే అంతా బాగుంటుందని.., అందుకే మన రాష్ట్రప్రభుత్వం రైతుసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రైతుల వద్ద, నాట్లువేస్తున్న మహిళల వద్ద సెలవు తీసుకుని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ముందుకు సాగిపోయారు..

### హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, ఇందిరాకాలనీ, వనపర్తిలో డిజిటల్ తరగతులు

# ప్రారంభించిన జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ హరిజనవాడ హెచ్ఎం



**తొలి సమయం వనపర్తి జులై 26**

హెడ్మాస్టర్ చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ బిలి ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత మరియు వారి మిత్రులు హనీష్, భాస్కర్ మరియు శ్యామల కలిసి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఇందిరా కాలనీ పాఠశాలకు డిజిటల్ తరగతుల కోసం 11 వేల రూపాయల స్మార్ట్ టీవీని బహుకరించడం జరిగింది. ఈరోజు స్మార్ట్ టీవీ ని ప్రారంభించి ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత ని పాఠశాల హెచ్ఎం శ్రీ జి రంగస్వామి ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ జిహెచ్ఎం తో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, జి. హుస్సేన్ మరియు వసంత , జిటి శ్యామ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర నాయకులు, శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మరియు 5 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాసులు ఈరపోగు అంజి యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇంకా విద్యార్థి నాయకులు భాను, శివ, సుకుమార్ అందరూ కలిసి ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది ప్రభుత్వం తరఫునుంచి వచ్చిన స్కూల్ డ్రెస్సు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించిన ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత ని వారి మిత్రులకు అతిథులందరూ సన్మానించి అభినందించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ టీవీ నిర్వహిం చడానికి బాగా ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థులకు పాఠాలు చెప్పడం విద్యార్థులకు సులువుగా నేర్చుకోవడానికి వీలవుతుందని ఇలాంటి మంచి ఆలోచనతో డిజిటల్ టీవీ ఏర్పాటుచేసిన ఉపాధ్యాయురాలు నవనిత ని అభినందించడం జరిగింది.ప్రాథమిక పాఠశాలలో పలు సమస్యలను అతిథుల దృష్టికి తీసుకురావడం జరిగింది ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ఎన్ ఎస్ యు వై జిల్లా నాయకులు శ్రీకాంత్ పాఠశాల సమస్యలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి దృష్టికి మరియు వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు

# అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- క్షేత్రస్థాయిలో ప్రజలకు అసౌకర్యం కలిగితే సహించేది లేదు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి  ఇసుక కొరత రానీయవద్దని సూచన
- కరోనా సమయంలో రద్దయిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి
- దిశ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- పంచాయతీరాజ్, గ్రామపంచాయతీ సెక్రటరీల పనితీరుపై తీవ్ర అసంతృప్తి
- హాజరైన ఎమ్మెల్యేలు.. సమావేశం దృష్టికి పలు సూచనలు




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 26**

కొత్తగూడెం:అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని.. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించబోమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హెచ్చరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ( దిశ) సమావేశానికి ఎంపీ రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. ఇల్లెందు, పినపాక, భద్రాచలం, వైరా, అశ్వారావుపేట ఎమ్మెల్యే లతో కలిసి.. జిల్లాస్థాయి ఉన్నతాధికాలతో చర్చించారు. నేషనల్ హెల్త్ మిషన్, మధ్యాహ్న భోజనం, సర్వశిక్షా అభియాన్, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ తదితర పథకాల పురోగతి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖ టెండర్ల నిర్వహణలో విఫలమవుతుందని ఫలితంగా పలు అభివృద్ధి పనులు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పనితీరు మార్చుకోవాలని.. త్వరలోనే రీటెండర్లు నిర్వహించి పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామాల్లో ఇసుక కొరత రానీయొద్దని.. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ కు సూచించారు. పంచాయతీ కార్యదర్శులపై తీవ్రస్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయని.. స్వయంగా తన దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని.. వారి తీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి తీసుకెళ్లాలని సూచించారు. కరోనా సమయంలో ఆపివేసిన పలు రైలు సర్వీస్ లను పునరుద్ధరించాలని రైల్వే అధికారులను కోరారు. వర్షాకాలం కావడంతో పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా.. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. వివిధ శాఖల పనితీరులో లోపాలను వెల్లడించగా.. ఎంపీ స్పందిస్తూ త్వరలోనే అందరూ సరిదిద్దుకోవాలని, ఇకపై లోపాలు కనిపించొద్దని సూచించారు. క్రీడా సామగ్రి అందజేత.. వివిధ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు.. క్రీడా సామగ్రిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. బ్యాటరీ సైకిళ్లను కూడా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో..: వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిత్యం జనంతో  డిప్యూటీ స్పీకర్, డాక్టర్ రాంచంద్రు నాయక్



**తొలి సమయం మహబూబాబాద్ జులై 26:**


డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రు నాయక్ జనం తో నిత్యం మమేకం అవుతున్నారు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభం శంకుస్థాపనలకు విస్తృతంగా పర్యటిస్తున్నారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజలతో నూతన పద్ధతిలో శ్రమ సంస్కృతిని ఆచరణలో పెడుతూ.. నాట్లేసే మహిళలతో కలిసి  బురదలో నట్లు వేసిన దృశ్యం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది. ఉల్లేపెల్లి గ్రామ సమీపంలో వరి నాట్లు వేస్తున్న మహిళలను చూసి తన కాన్వాయ్ ని ఆపారు. మహిళలను ఆప్యాయంగా పలకరించారు, తెల్లటి బట్టలను తృణ ప్రాయంగా భావించి పాయింట్ ను మలిచి బురద పొలంలోకి దిగారు, పాటలు పాడుతూ నాట్లు వేసే మహిళలతో కలిసి చకచకా నాటు వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ.. కాలేజీ చదివే రోజుల్లో వ్యవసాయ పనులు ఇష్టంగా చేశానని వారితో అన్నారు అన్నదాత బాగుంటే దేశం బాగుంటుందని అందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.. ఆ తర్వాత నాట్లు వేసే మహిళలతో సెలవంటూ బయలు దేరి మహిళల్లో ఉత్సాహం నింపారు కంచర్ల గూడెం తండాలో... ప్రైమరీ స్కూల్లో మాలోత్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డై బెల్ట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ విప్పు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో  మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరభద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో

# సందర్శించిన ఓఎస్డి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై26**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఓఎస్డి గోపతి నరేందర్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను అకస్మాత్తుగా సందర్శించారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, స్టేషన్ యొక్క సెక్యూరిటీ విధానంను చెక్ చేసి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడడం జరిగింది. స్టేషన్ సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు నక్సలైట్ల విధివిధానాలపై అవగాహన కలిగి ఉండి సమాచారం సేకరించాలని, విధి నిర్వహణలో అలర్ట్ గా ఉండాలని స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , రాబోవు ఎలక్షన్లకు సంబంధించి గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ రాయలవెంకటేశ్వర్లు, సుజాతనగర్ మాలోత్ రమాదేవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సెయింట్ మేరీ పాఠశాలపై చర్య తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్, డిఇఓ కు విద్యార్థి సంఘాలు వినతి

విద్యార్థి సంఘ నాయకులు పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్

**తొలి సమయం దంతాలపల్లి జూలై 26,**



మండల కేంద్రంలోని సెయింట్ మేరీ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా నడుస్తుందని, పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీఈఓ కు విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో, ప వినతి పత్రం సమర్పించారు, పాఠశాల, పాఠశాలయాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి నిరుద్యోగ చేసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ సెయింట్ మేరీ పాఠశాలకు యాజమాన్య హక్కులు లేవని లీస్ట్ లేదని నిబంధనలకు విరుద్ధంగా ఐఐటి మెడికల్ ఫౌండేషన్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తుందని ఫిట్నెస్ లేని అర్హత లేని ఉపాధ్యాయుల చేత విజయవదన చేపిస్తున్న పాఠశాలపై తక్షణమే చర్య తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ డీఈవో రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి పాఠశాల విషయంలపై వివరించి వినతి పత్రం అందజేశారు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేసినట్లు వరకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేట లో ఘనంగా సీపీఐ

## 3వ మహాసభలు  శ్రేణుల్లో కొత్త ఉత్సాహం








**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం జులై 26**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట లో సీపీఐ 3వ మహాసభలు ఉత్సాహభరిత వాతావ రణంలో నిర్వహించబడ్డాయి. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చి భారీ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మహాసభలను ప్రారంభించగా, జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ప్రతినిధులను ఉద్దేశించి పార్టీ లక్ష్యాలు, దిశానిర్దేశం పై ప్రసంగించారు. ఈ మహాసభలు జిల్లా స్థాయి నాయుకులు మరియు రాష్ట్ర స్థాయి నాయకులు.. పాల్గొన్నారు ముఖ్యంగా కార్యకర్తలలో  కొత్త ఉత్సాహాన్ని నింపి, పార్టీ బలోపేతానికి కీలక ఘట్టంగా నిలిచాయని నేతలు అభిప్రాయపడ్డారు. శ్రేణుల్లో పోరాట స్ఫూర్తిని పెంచేందుకు మహాసభలు ఉపయోగపడినట్లు పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సిపిఐ శ్రేణులు అత్యధికంగా పాల్గొన్నారు

## నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో

# మంత్రి పొంగులేటి పర్యటన

- మంత్రులు భట్టి, తుమ్మల, వాకిటి శ్రీహరితో కలిసి ఐడీవోసీలో సమీక్షా సమావేశానికి హాజరు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 26**

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పాల్వంచలోని ఐడీవోసీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమీక్షకు మంత్రి పొంగులేటితో పాటు ముఖ్యఅతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా ఇన్ చార్జి మంత్రి వాకిటి శ్రీహరి హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.

## విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి



**తొలి సమయం వరంగల్ జూలై 26**
జిల్లాలోని 13 మండలాల్లో 73 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో "స్ఫూర్తి" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, భావోద్వేగ నియంత్రణ, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ డా. సత్య శారద పర్యవేక్షణలో నిర్వహించారు.విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్స్, అధికారులు తరగతులు నిర్వహించగా, అనంతరం వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు. పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి, సంగెం, నరసంపేట తదితర ప్రాంతాల్లో జిల్లా అధికారులు విద్యార్థులతో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా నీలం రాజు కిషోర్ నియామకం

**తొలి సమయం వరంగల్ జూలై 26**



మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగానికి వరంగల్‌కు చెందిన నీలం రాజు కిషోర్ యువజన అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ మున్నూరు కాపు సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ పదవికి తనను నియమించినందుకు సంఘం గౌరవ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం రావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు పోతు కుమార్ స్వామి, పెంచల గోపిలకు కృతజ్ఞతలు తెలిపారు."సంఘ బలోపేతం కోసం నూతన బాధ్యతను న్యాయంగా నిర్వర్తిస్తాను," అని నీలం రాజు కిషోర్ హామీ ఇచ్చారు.

## స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**తొలి సమయం వరంగల్ జూలై 26**
రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు స్కూల్ బస్ డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ సుజాత నేతృత్వంలో చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ సుజాత మాట్లాడుతూ, "ప్రైవేట్ పాఠశాలలు తమ డ్రైవర్లు మద్యం సేవించకుండానే డ్యూటీకి వస్తున్నారో లేదో తప్పనిసరిగా పరీక్షించాలి" అని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆమె హెచ్చరించారు.

## మట్టేవాడ పోలీసుల హెచ్చరిక, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు ఎస్ హెచ్ ఓ కరుణాకర్ రావు

**తొలి సమయం వరంగల్ జూలై 26**



వరంగల్ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని పోలీస్ శాఖ సూచించింది. వరదల నేపథ్యంలో నదులు, వాగులు, చెరువులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున, వాటి సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.డయల్ 100 సేవలు 24%ఇ%7 అందుబాటులో ఉన్నాయి. ప్రమాదాలకు గురయ్యే పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని మట్టేవాడ %వానూ% కరుణాకర్ రావు విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూలై 26**
ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు చేశారు.శనివారం సచివాలయంలో జరిగిన రివ్యూలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్ల వారానికి కనీసం ఒక్కసారి పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, పలువురు ,ప్రజాప్రతినిధులు ,ఉన్నతాధికారులు, పాల్గొన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు ?205 కోట్లు విడుదల భూసేకరణకు ఆర్థిక అడ్డంకులు లేవని మంత్రి స్పష్టం.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం వేగంగా కొనసాగుతోంది.వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సీఎం సంకల్పం మేరకు అధికారులు పనిచేయాలి.భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు దసరాకి పూర్తి చేయాలని మంత్రి సూచన .రూ.4170 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ దశలవారీగా వేగవంతం చేయాలి.ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సింగారంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ రవిచంద్ర

**తొలి సమయం వరంగల్ జూలై 26**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ, శంకర్ నాయక్, దిండిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకుడు అని, ఆయన రాజ్యాంగ నిర్మాణంలో అందించిన సేవలు చిరస్థాయిగా గుర్తించదగ్గవని చెప్పారు. కేసీఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్రానికి సంక్షేమ పథకాలతో అభివృద్ధి కలిగించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళితబంధు రద్దుతో ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా గ్రామస్థులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. "జై



భీమ్", "జై తెలంగాణ", "కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి" వంటి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# డఫోడిల్స్ పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

**జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం**

**డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్- ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం**



**తొలిసమయం నర్సంపేట జులై 26**
జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.శనివారం నర్సంపేట డోఫోడిల్స్ పాఠశాలలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు చేర్మెన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమర జవాన్లకు నివాళులు అర్పించి ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...కార్గిల్ యుద్ధం మన భారత సైనికుల అసాధారణ ధైర్యానికి చిహ్నమని.దేశాన్ని కాపాడేందుకు వారు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని.ఈ విజయ్ దివస్ అంటే కేవలం ఓ యుద్ధ జయమే కాదు అది దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం. యువతలో దేశ ప్రేమ, కర్తవ్య భావన పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు కీలకమని వివరించారు. విద్యార్థులందరికి కార్గిల్ యుద్ధ నేపథ్యం, సైనికుల ప్రాణత్యాగాల గురించి అవగాహన కల్పిస్తూ, దేశాన్ని మించిన ధర్మం లేదని జవానులకు సెల్యూట్ అని అన్నారు.అనంతరం ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహి ంచిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి ,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల ,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులు

**తొలి సమయం మరిపెడ జులై 26 2025:**
మరిపెడ పట్టణం లో కార్గిల్ సెంటర్లో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీరమరణం పొందిన వీర సైనికులకు ఘనంగా నివాళ్ళు అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఏమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూయుద్ధంలో భారత సైన్యం విజయం సాధించి, ఆక్రమణదారులను తరిమికొట్టి కార్గిల్ మరియు ద్రాస్ సెక్టార్ లోని ఆక్రమిత ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంది అన్నారు.మనం దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవాన్లను ఎప్పటికీ స్మరించుకుంటూ వారి ఎనలేని సేవలను కొనియాడారు ,దేశం కోసం వారి విలువైన ప్రాణాలను అర్పించినారు అని అన్నారు



# ఘనంగా 26వ కార్గిల్ విజయ్ దివస్ నీరా ఆర్యా 27వ వర్ధంతి వేడుక

**కుటుంబం కంటే దేశమే ముఖ్యంగా జీవితాన్ని తృణ ప్రాయం చేసిన త్యాగమయి నీరా ఆర్యా**

**డా : నాగరాజు కందుల**




**తొలి సమయం, మహబూబాబాద్ జులై 26:**
దేశ సరిహద్దులను కాపాడేవాడు జవాను అయితే, దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అన్నారు స్వాతంత్ర్య సమరయోధురాలు నీరా ఆర్య దేశభక్తి, త్యాగం గురించి వివరిస్తూ..బ్రిటిష్ కాలంలో నేతాజీని పట్టుకోవాలని బ్రిటిష్ సి ఐ డి ఆఫీసర్ అయిన శీతల ప్రసాద్ కు ఆదేశాలు వచ్చినప్పుడు, ఆఫీసులో పనిచేస్తున్న నీరా ఆర్య త్యాగాన్ని వివరించారు ముందుగా దేశం %-% తర్వాత కుటుంబం' అనే ఘన సందేశాన్ని దేశానికి అందించిన సందర్భాన్ని తెలిపారు. నేతాజీ రహస్యాన్ని నీరా ఆర్యా ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం రాబట్టే ప్రయత్నం లో నీరా ఆర్యా ఎంతటి హింస నైనా భరించి కాని నేతాజీ రహస్యాన్ని చెప్పలేదన్నారు..నీరా ఆర్యా నేటి తరానికి ఆదర్శం అన్నారు కుటుంబం కన్నా దేశమే ముఖ్యంగా త్యాగాలు చేసింది అన్నారుఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కురియావుల గంగాధర్, కోశాధికారి మైసరోహిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కో సెక్రెటరీ వోబ్బిలి శెట్టి రామకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త బవిరిశెట్టి శ్రీనివాస్, గుండెపాక నాగరాజు, మాజీ సైనికులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101